# ఎట్టకేలకు 3 స్కూళ్లకు తాళం

**గుర్తింపు లేకుండా అడ్మిషన్లు తీసుకోవడంపై కలెక్టర్ ఆగ్రహం , పాఠశాలలు మూసివేయాలని డీఈఓ ఆదేశం**

**మహబూబ్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో గుర్తింపు లేకుండా అడ్మిషన్లు చేసుకున్న మూడు పాఠశాలల పై విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మూడు పాఠశాలలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు లేవని గమనించాలని సూచించారు. విద్యార్థి సంఘాల నాయకులు చేసిన నిరంతర పోరాటం, ఉద్యమ ఒత్తిడికి చివరకు విద్యాశాఖ కదిలి వచ్చి అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న మూడు పాఠశాలలకు తాళం వేశారు. కలెక్టర్ విజయేంద్ర బోయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో గుర్తింపు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటూ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నడుస్తున్న క్రింది 3 ప్రైవేట్ స్కూళ్లను గురువారం ఎంఈఓ మూసి వేయించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మాస్టర్ మైండ్ స్కూల్, ఒక్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాలలో అనుమతి లేకుండానే ఇన్ని రోజులు అడ్మిషన్లు కొనసాగించడం ఇది ఎలా సాధ్యమైందని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. తమ పోరాటాల వల్లే ఈరోజు ఆ పాఠశాలలో మూతబడ్డయని, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ - జిల్లా సెక్రటరీ భరత్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ భరత్ పేర్కొన్నారు.



విద్యార్థి సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# కేసులకు భయపడేది లేదు

**కెసిఆర్ వెంటే తెలంగాణ సమాజం**

**బొగ్గు స్కాం దారి మళ్లించేందుకే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్**

**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్**

**నోటీసులపై మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఫైర్**

**మహబూబ్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని బిఆర్ ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని దుయ్యబట్టారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేకనే సీఎం రేవంత్ వరుసగా నోటీసుల డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కాంల నుంచి దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బిఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారని చెప్పారు. కేసిఆర్ వెంట తెలంగాణ సమాజం అంతా ఉందని ఆ విషయం అధికారంలో లేకపోయినా ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లోనే మరోసారి స్పష్టం అయిందని చెప్పారు. మీ కేసులకు, నోటీసులకు భయపడేది లేదు. అక్రమ కేసులపై ప్రజా క్షేత్రంలోనే బీఆర్ఎస్ తేల్చుకుంటుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌కు కేసులు కొత్తేమీ కాదన్నారు.



డా.సి.లక్ష్మారెడ్డి (ఫైల్)




సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**జాతీయ రహదారి భూ సేకరణ**

# నిర్మాణ పనులపై సమీక్ష

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలో 167కే జాతీయ రహదారికి అవసరమైన చివరి దశలో ఉన్న కొల్లాపూర్,నాగర్‌కర్నూల్ పరిధిలో ఉన్న భూ సేకరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో పురోగతిని, పరిహార చెల్లింపులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి అధికారులు, రెవిన్యూ శాఖల అధికారులతో భూ సేకరణ, నిర్మాణ పురోగతి పనులపై, అదనపు కలెక్టర్ పి అమరేందర్‌తో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న చివరి దశ భూసేకరణలో జాప్యం చేయకుండా మానవీయ కోణంలో రైతులకు లాభాలు వివరించి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రాంతాల వారిలో అవసరమైన భూసేకరణలో సమస్యల వివరాలను కలెక్టర్ ఆర్డీఓలను అడిగి తెలుసుకున్నారు.భూ సేకరణ పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డీఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ జాతీయ రహదారి నిర్మాణ పనుల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులతో మాట్లాడి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భూసేకరణ నోటిఫికేషన్లు, పరిహారం, అవార్డుల ఖరారు వంటివి అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈసమావేశంలో, ఆదిత్య ధర్ త్రివేది,ఈఈ,ఆర్ఓ, ఓఆర్‌టీ, హెచ్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ఆర్డీఓలు, సురేష్, బన్సీలాల్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**అన్ని రాజకీయ పార్టీలు**

# సహకరించాలి

**గద్వాల, జనవరి 29, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లాకలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికలపై గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ముందుస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్‌లను ఏర్పాట్లు చేసినట్లు - మిగతా4లో..

# అధిష్టానం నిర్ణయమే ఫైనల్

**సీనియర్ల సలహాలు సూచనలు పరిగణనలోకి**

**జనాదరణ ఉన్నవారికే ప్రాధాన్యత**

**సర్వేల ఆధారంగా నిర్ణయం**

**పార్టీ లైన్ దాటొద్దు**

**50కి పైగా డివిజన్లలో**

**కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం**

**సీఎంకు కానుకగా ఇద్దాం : ఎమ్మెల్యే యెన్నం**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 29 ప్రభాత వార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని, మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక సర్వేలు సీనియర్ల అభిప్రాయాలు సూచనలు అధిష్టానం ఫైనల్ నిర్ణయం మేరకే ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. 60 డివిజన్లలో 50కి పైగా స్థానాలు గెలుచుకొని కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదని, మహబూబ్‌నగర్ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తోందని, అందుకే రాబోయే మూడు సంవత్సరాలతో పాటు మరో ఐదు సంవత్సరాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.75 సంవత్సరాల చరిత్రలో ఎవరూచేయలేని అభివృద్ధి,పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకున్న అభివృద్ధి మహబూబ్‌నగర్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూ. 603 కోట్లతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. అలాగే విజన్-2047ను లక్ష్యంగా పెట్టుకొని రూ.220కోట్లతో శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూడా ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేయడం మహబూబ్‌నగర్ ప్రజల అదృష్టమన్నారు.విద్య,మౌలిక సదుపాయాలకు పెద్దపీట మహబూబ్‌నగర్‌కు ఐఐటీ కళాశాల కేటాయించడం ద్వారా ఈ ప్రాంతాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, రూ. 600 కోట్లతో నిర్మించనున్న ఈ కళాశాల కోసం తొలి దశలోనే రూ.200 కోట్లతో పనులు ప్రారంభించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. నగరంలో రూ.150 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, షెడ్లు,పార్కులు,వీధిలైటింగ్ వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, అడిగిన ప్రతిదీ మహబూబ్‌నగర్ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎవరి జోక్యం ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా మూడు సర్వేలు నిర్వహిస్తుందని, తాను వ్యక్తిగతంగా మరో రెండు సర్వేలు చేయిస్తానని తెలిపారు. ప్రజల్లో విశ్వసనీయత, పార్టీపై నిబద్ధత, గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకునే అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వారినే పరిగణనలోకి తీసుకుంటామని, స్వతంత్రంగా నామినేషన్ వేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు. పార్టీ లైన్ అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.మేయర్, డిప్యూటీ మేయర్ ఎంపికపై తాను సూచన మాత్రమే చేయగలనని, తుది నిర్ణయం పీసీసీ, ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటారని తెలిపారు. ఎవరూ ఊహాగానాలతో వార్తలు రాయకూడదని ఆయన మీడియాను కోరారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ నాయకత్వంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం 8 కమిటీలను ఏర్పాటు చేసి, ఒక కుటుంబంలా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్ భవిష్యత్తును, తలరాతను మార్చే బాధ్యతతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్‌పి వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్

**మున్సిపల్ ఎన్నికల్లో**

**లబ్దికోసం కెసిఆర్‌కు సిట్ నోటీసులు**

**ఎవరెస్టు శిఖరమంతా ఎత్తు ఎదిగిన**

**కెసిఆర్‌ను బలహీనపరచాలను**

**కోవడం రేవంత్ మూర్ఖత్వం**

**కేసులకు భయపడం**

**బరిగీసి బారాబర్ కొట్లాడుతాం**

**మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , స్వామి గౌడ్

**వనపర్తి, జనవరి 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ వ్యతిరేకతను,పాలన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి మున్సిపల్ ఎన్నికలలో లబ్ధిపొందడానికి సిట్ విచారణ పేరుతో కెసిఆర్ కు నోటీసులు అందజేయడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నేడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్, చంద్రబాబు నాయుడు వంటి వారి కంటే బలవంతులు కారని తెలంగాణ రాష్ట్ర సాధనను చంద్రబాబు, వైఎస్ఆర్ అణచాలని, ఆపాలని, నిరోధించాలని ఎన్ని కుట్రలు పన్నినా మనో నిబ్బరంతో ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ కు విచారణలు,కేసులు వెంట్రుకతో సమానమని అన్నారు. ప్రభుత్వం చేసే చిలిపి,చిల్లర చేష్టలతో వారి మీద ప్రజలు అసహ్యం, ఏహ్యాభావం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బరిగీసి బారాబర్ కొట్లాడుతాం బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి నిరంజన్ రెడ్డికి ముందు నిరంజన్ రెడ్డి తర్వాత చూడాలి నిరంజన్ రెడ్డి హయాములో అభివృద్ధి పరుగులు పెట్టింది. ప్రజలు నిజం వెంట అభివృద్ధి వెంట నిలబడాలి. వనపర్తి మున్సిపల్ ఎన్నికల ఇన్చారికజ స్వామి గౌడ్ మాజీ శాసన మండలి చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికలో బి.ఆర్.ఎస్ పార్టీ తరపున పోటీచేబోతున్న 29మందితో కూడిన మొదటి జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ నిజమైన ప్రజా సేవకులను,పార్టీ విదేయులను వడపోసి ప్రకటించామని ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించి నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పాలన చేతకాక ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఫోన్ ట్యాపింగ్ డ్రామా ఆడుతున్నారని గూఢచార వ్యవస్థ ఈ నాటిది కాదని కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కోసం టివి సీరియల్ నడుపుతున్నారని కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలకు ఇస్తామన్న రూ. 2500, ఆసరా పింఛన్లు రూ. 4000,తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా భరోసా విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్ గ్యాస్, సబ్సిడీ రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, సకాలములో యూరియా అందించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. సుపరిపాలన కోసం బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు బి.లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్, గంధం బాలపీరు, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, వెంకట్ సాగర్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, నీలస్వామి, జానంపేట శ్రీనివాసులు, నందిమల్ల రవి తదితరులు ఉన్నారు.

**ప్రభుత్వ భవనాలకు స్థలాలను గుర్తించాలి**

# నివేదికను పంపాలి

**తహసిల్దార్లకు మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం**



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 29 ప్రభాత వార్త :** ప్రభుత్వ భవనాల కోసం భూములను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ విసి కాన్ఫరెన్స్ హాల్‌లో తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ),గ్రామసబ్ సెంటర్లు తదితర భవనాల నిర్మాణానికి అనువైన భూములను గుర్తించాలని తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూములు గుర్తించిన వెంటనే గ్రామసభలు నిర్వహించి, గ్రామసభ తీర్మానాలతో కూడిన ప్రతిపాదనలను సమర్పించాలని సూచించారు. కేవలం ప్రభుత్వ భూములు లేదా వివాదరహిత భూములనే ఎంపిక చేసి తాజా ప్రతిపాదనలు పంపించాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం ఎంపిక చేసిన మండలాల్లో పైలట్ ప్రాతిపదికన చేపట్టిన భూభారతి భూసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి భూస్వామి భూమి యొక్క ఖచ్చితమైన సరిహద్దులు, అక్షాంశ-రేఖాం శాలతో నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే పనుల కోసం లైసెన్సు పొందిన సర్వేయ ర్లను వెంటనే నియమించి, త్వరితగతిన సర్వే చేపట్టాలని సర్వే శాఖ అధికారులను ఆదేశించా రు. అదేవిధంగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఓటర్ల ధృవీకరణ (వోటర్ వెరిఫికేషన్) కనీసం 90 శాతం, ప్రొజెనీ మార్కింగ్ 75 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్‌డిఓ నవీన్, ఎడి సర్వే అశోక్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

**విద్యే మీ భవిష్యత్తుకు**

# బలమైన పునాది

**విద్యార్థులు జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును**

**మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దు**

**దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,**

**కళాశాల (బాలుర)ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**దేవరకద్ర,జనవరి 29 ప్రభాతవార్త :** విద్యార్థులు జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, విద్యే మీ భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర)ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఎస్ఎస్‌సి పరీక్షలు సమీపిస్తున్న నేపద్యంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసం కష్టపడి చదవాలని,చదువును నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.విద్యార్థులకు అందుతున్న వసతులు,బోధనవిధానం తదితరఅంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థుల ఎ,బి సెక్షన్ తరగతి గదులను సందర్శించి బోధన ప్రక్రియను గమనించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు ప్రస్తుతం ఏ అంశాలు చదువుతున్నారు. ప్రాక్టికల్ ల్యాబ్ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా, ఇంటర్మీడియట్ పూర్తయ్యాక భవిష్యత్తులో ఏమి చేయాలనుకుంటున్నారు అనే - మిగతా4లో..



రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# యాప్ ద్వారా యూరియా అమ్మకం...

**- యూరియా సరఫరా పాయింట్లలో కలెక్టర్ తనిఖీ**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త:** రైతులు గూగుల్ ప్లే స్టోర్‌లో లేటెస్ట్ వర్షన్‌లో అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, జిల్లాలోని ఏ దుకాణం నుండైనా యూరియా బుక్ చేసి కొనుగోలు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రైతులు యూరియా తీసుకునే సమయంలో తప్పనిసరిగా బుకింగ్ ఐడీని డీలర్‌కు చూపించాలి అని, యాప్‌లో బుక్ చేసిన సంచుల సంఖ్య ఆధారంగా మాత్రమే షాప్ యజమానులు యూరియా అందించాలని ఆదేశించారు. అచ్చంపేట పట్టణంలో హాకా రైతు సేవా కేంద్రాన్ని యూరియా సరఫరా పాయింట్లలో యూరియా ఎరువుల లభ్యత, పంపిణీ పరిస్థితులను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా నిల్వలు, సరఫరా విధానం, రైతులకు పంపిణీ - మిగతా4లో..

**రేవంత్ దుర్మార్గపు పాలనకు**

# ఇదే నిదర్శనం

**కెసిఆర్ చేసిన అభివృద్ధి చెరగని ముద్ర ఎమ్మెల్సీ**

**మహబూబ్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనం అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి ఎప్పటికీ చెరిగిపోని ఒక ముద్రలా ఉండిపోతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేస్తున్న స్కామ్‌లు ఒక్కొక్కటి బయటపడుతున్నందుకే మీడియా దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు చేస్తుందని ఆరోపించారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, మీ చిల్లర రాజకీయాల కోసం ఆయన వ్యక్తిత్వాన్ని ఇలా పలుచన చేసే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.



ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి (ఫైల్)

## కాలనీ వాసుల సమస్యలను తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్

**తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు డా. చిక్కుడు వంశీకృష్ణ**



సాయినగర్‌లో విద్యార్థుల ప్రగతి నివేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల, జనవరి 29 ప్రభాతవార్త :** కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్క రించేందుకు మార్నింగ్ వాక్ చేపట్టడం జరిగిందని తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలో ఉదయం సాయినగర్ కాలనీ రెండో వార్డులో పర్యటించారు. వార్డులో సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యల పట్ల నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు, సిసి రోడ్ల నిర్మాణం, వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చూడాలని, సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, మండల విద్యాధికారి జీవన్ కుమార్, మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడుపాల గోపాల్ రెడ్డి, కపిలవాయి శేఖర్, సుంకరి బాలరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రం సందర్శనలో విద్యార్థులు



వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల విద్యార్థులు

**ఉప్పునుంతల, జనవరి 29 ప్రభాతవార్త :** పాలెం లోని ప్రొ॥ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గుడిపల్లి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును విద్యార్థులు తిలకించారు. పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల కు చెందిన విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అందులో భాగంగా పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క చరిత్ర గురించి, వ్యవసాయ రంగంలో వారు చేస్తున్న కృషిని, వివిధ కార్యక్రమాల గురించి ప్రొజెక్టర్ ద్వారా వీక్షించారు.అనంతరం క్షేత్ర పర్యటన ద్వారా అక్కడ వారు సాగు చేస్తున్న వివిధ రకాల కొత్త రకాల వంగడాల గురించి శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం గుడిపల్లి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ నీటి పంపింగ్, వాటి గురించి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్శనలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ గౌడ్, అజ్మతుల్లా, లక్ష్మణ్, రాజ వర్ధన్ రెడ్డి, కవిత, శ్రీలత, అంజన్ కుమార్, మహమూదా తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

**రౌడీషీటర్లకు సిఐ ఇజాజుద్దీన్ కౌన్సిలింగ్**



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ ఇజాజుద్దీన్

**మహబూబ్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ తెలిపారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు రౌడీషీటర్లను పిలిపించి, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిఐ ఇజాజుద్దీన్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో రౌడీషీటర్లు గానీ, ఇతర వ్యక్తులు గానీ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ప్రజల ప్రశాంతతకు విఘాతం కలిగించే ఎవరికైనా ఇదే విధమైన చట్టపరమైన చర్యలు అమలు చేయబడతాయని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సంబంధిత రౌడీషీటర్ల నుంచి ప్రతి ఒక్కరి వద్ద నుంచి రూ.లక్ష విలువైన బాండ్‌ను సంబంధిత అధికారుల ఎదుట బంధపత్రంగా తీసుకోవడం జరిగిందని ఇన్స్‌పెక్టర్ ఇజాజుద్దీన్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించడమే పోలీసు శాఖ లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిఐ ఇజాజుద్దీన్ ప్రజలను కోరారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



భీష్మ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 29 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామ కృష్ణ, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, నిర్వాహక సభ్యులు క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్యలతో కలిసి భీష్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి మాట్లాడుతూ మహాభారతానికి మూల స్తంభం భీష్ముడని, ఆయన అసలు పేరు దేవా ప్రతుడు ఈ జన్మలో అసలు వివాహం చేసుకొనని భీషణ ప్రతిజ్ఞ చేసాడని, అందుకే భీష్ముడు అని పేరు వచ్చిందన్నారు. స్వచ్ఛంద మరణం భీష్మునికి ఉన్నదని కురుక్షేత్ర సంగ్రామంలో నేలకొరిగిన తాను దక్షిణాయనలో దేహం విడవడం ఇష్టం లేక 58 రోజుల పాటు అంపాశంయపై మీద ఉండి ఉత్తరాయణం పుణ్యకాలంలో ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు. తనకి స్వచ్ఛంద మరణం ఉన్నప్పటికీ అధర్మం తెలిసి కూడా కౌరవుల పక్షాన నిలిచి తన కళ్ళ ఎదుట అన్యాయం జరుగుతున్నప్పటికీ కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎదురు చెప్పలేక అంపాశంపై ఎండకు ఎండుతూ గాయాల బాధను భరిస్తూ తనకు తాను శిక్ష విధించుకున్నాడన్నారు. విష్ణు సహస్రనామాలు వెయ్యి విధాలుగా కీర్తించి సమస్త మానవాళికి అందించిన భీష్మ పితామహుడు అని కొనియాడారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, నాయకులు విజయేందర్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, నిరంజన్, తాటికొండ కృష్ణారెడ్డి, నిరంజన్, కాడురామ్, రవినాయక్, పుల్లయ్య, జంగిలి యాదగిరి, రంగయ్య, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులను ఉన్నారు.

## సమాజ మేలుకొలుపుకే.. వార్తాపత్రికలు



విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

**చిన్న చింతకుంట, జనవరి 29 ప్రభాతవార్త :** సమాజ మేలుకొలుపుకి వార్త పత్రికలు ఇంత దోహదపడతాయని క్లాస్ మెంట్ క్లబ్ ఫౌండర్ అధ్యక్షులు వి. రాఘవేందర్ తెలిపారు. గురువారం జాతీయ వార్త పత్రిక దినోత్సవం సందర్భంగా మండలంలోని లాల్ కోటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ వార్తాపత్రికల దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు క్లాస్మెంట్ క్లబ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంయుక్తంగా నగదు బహుమతులను అందజేశారు. 365 రోజుల ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని విద్యార్థులకు ఉపయోగకరమైన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంఈఓ మురళీకృష్ణ అధ్యక్షత వహించగా క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు వై. పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వార్తా పత్రికలు పనిచేస్తాయన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారాన్ని చూపే వార్త అలాంటి వార్తా పత్రికలను ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో క్లాస్‌మెంట్ క్లబ్ రాష్ట్ర సెక్రెటరీ కె.పి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అంతకుముందు ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అచ్చంపేట పట్టణంలో గ్రూప్-1 అధికారులకు శిక్షణ

- శిక్షణ తరగతుల నిర్వహణకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- శిక్షణ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



గ్రూప్-1 అధికారులకు శిక్షణ ఇచ్చే ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రూప్-1 అధికారులకు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు అచ్చంపేట పట్టణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం అచ్చంపేట పట్టణంలో కొత్తగా ఎన్నికైన గ్రూప్-1 అధికారులకు ఆశ్రమ పాఠశాలలో శిక్షణ తరగతులకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఒక విడతలో 150 మంది గ్రూప్-1 అధికారులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొననున్న నేపథ్యంలో, వారికి అవసరమైన వసతి, భోజన సౌకర్యాలు, శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన తరగతి గదులు, సమావేశ మందిరాలు తదితర ఏర్పాట్లను అచ్చంపేటలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల నిర్వహణకు ఉపయోగించే గదుల సౌకర్యాలు, కూర్చోవడానికి సరైన వసతులు, విద్యుత్, తాగునీరు, శుభ్రత, భద్రత వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. అలాగే రాత్రి వసతి ఏర్పాట్లు, భోజన ఏర్పాట్ల నాణ్యత, వంటశాల నిర్వహణ, మరుగుదొడ్లు, మూత్రశాలల శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణకు హాజరయ్యే గ్రూప్-1 అధికారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించాలి

**నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ద్వారా సలహాలు,సూచనలు అందించాలి**

**ఎన్నికల సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



నామినేషన్ల స్వీకరణ విధానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**దేవరకద్ర, జనవరి 29 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించాలని, దేవరకద్ర మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని వారు నేరుగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్లు దాఖలు చేయుటలో అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ద్వారా సలహాలు, సూచనలు అంద చేయాలని సూచించారు.నామినేషన్ దాఖలుకు కావలసిన డాక్యుమెంట్లు చెక్ లిస్ట్ ను ప్రదర్శించాలని, అభ్యర్థులకు చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నామినేషన్ లు దాఖలు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు జనవరి 30వ తేది చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి, క్యూలైన్లు సక్రమంగా నిర్వహించాలని, అన్నారు. కచ్చితంగా అ నామినేషన్లు వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సమయం నమోదు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, పోలీస్ శాఖతో సమన్వయం పెంచి శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రిటర్నింగ్ అధికారులు, దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఈవో సీతానాయక్, మున్సిపల్ అధికారులు, దేవరకద్ర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి

**మీడియా సెంటర్ ప్రారంభంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**



మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని రూమ్ నెం.120 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయంను లెక్కించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని అదనపు కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, జనవరి 29 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పెబ్బేరులోని మున్సిపల్ కార్యాలయం, కొత్తకోటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. అనంతరం హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు టిపోల్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి సింబల్స్‌ని



కొత్తకోట లోని నామినేషన్ల కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

చూపించాలని సూచించారు.

**కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన....**

పెబ్బేరు పురపాలికకు సంబంధించి పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాల, కొత్తకోట పురపాలికకు సంబంధించి కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, సేకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇతర రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోడ్డు భద్రత పట్ల సమాజాన్ని జాగృతం చేయాలి

**మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రఘుబాబు**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**దేవరకద్ర,జనవరి 29 ప్రభాతవార్త:** విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల సమాజాన్ని జాగృతం చేయాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘుబాబు పిలుపునిచ్చారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా దేవరకద్రలోని డోకుర్ తపోవన్ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘుబాబు రోడ్డు భద్రత నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నియమ నిబంధనలు పాటించడం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. విద్యార్థులు నిరంతరం కష్టపడి చదువుకొని ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల తల్లిదండ్రులను స్థానికులకు చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులందరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాషా, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమా, సబిహ, పావని, సరిత, అనిత,భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మోనిక, లత, గౌతమి, శ్రావణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

**రాజు నాయక్ తండా సర్పంచ్ రాము నాయక్**



విద్యా బోధన వింటున్న సర్పంచ్ రాము నాయక్

**కోయిల్ కొండ జనవరి 29, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని మండలంలోని రాజునాయక్ తండ సర్పంచ్ రాము నాయక్ అన్నారు. గురువారం గ్రామంలోని పాఠశాలను గ్రామ సర్పంచ్ సందర్శించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ప్రతినిత్యం అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో కూడి ఉండాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సర్పంచ్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణ మొత్తం కలియతిరిగి పాఠశాలకు కావలసిన వసతుల గురించి సర్పంచ్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ఆత్మకూర్ జనవరి 29, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి గురువారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎన్నికల కేంద్రాలను ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీపాదూ తాసిల్దార్ చాంద్ పాషా మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఎన్నికల వాహనకు ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తాసిల్దార్ విలేకరులకు తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పక్షాల నాయకులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎలాంటి అవకతవకలు తావు లేకుండా నిర్వహణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులు వారు ఆదేశించారు.

## విస్తీర్ణ అధికారులు ప్రతి గ్రామంలో క్యాంపెయిన్ చేయాలి

**మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్**

**ఉప్పునుంతల, జనవరి 29 ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ యాప్ గురించి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రతి గ్రామంలో క్యాంపెయిన్ నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ వివరించారు. ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండి వారికి సహకారం అందించాలని విస్తీర్ణ అధికారులకు వివరించారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల క్లస్టర్ రైతు వేదికలో మండల విస్తీర్ణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్‌తో పాటు విస్తీర్ణ అధికారులు మంజుల తో పాటు అన్ని క్లస్టర్ పరిధిలోని విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా కొప్పు అంజయ్య

**వెల్దండ, జనవరి 29 ప్రభాతవార్త:** మండల మాదిగల ఐక్య వేదిక కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులుగా అజిలాపూర్ గ్రామానికి చెందిన కొప్పు అంజయ్య ను నియమిస్తూ మండల ఐక్య వేదిక వ్యవస్థాపక కమిటీ నాయకులు జయప్రకాష్, నక్కర కంటి శ్రీనివాస్, కొయ్యల పుల్లయ్య, తక్కళ్ళపల్లి శేఖర్, గుద్దటి ప్రభాకర్, దార్ల కుమార్, తాంద్ర జంగయ్య, దుబ్బ నాగేషలు జారీ చేసిన ఉత్తర్వులను మాదిగల ఐక్య వేధిక నాయకులు గురువారం కొప్పు అంజయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, నాయకులు కొమ్ము అంజయ్య, పోలే వెంకటయ్య, ఈదులపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

## ఆత్మకూరు సీఐ శివకుమార్



మున్సిపల్ కార్యాలయం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సిఐ శివకుమార్, పోలీస్ సిబ్బంది

**ఆత్మకూర్ జనవరి 29, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి అమరచింత ఆత్మకూరు పట్టణాలలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు సిఐ శివకుమార్ అన్నారు. గురువారం రోజు ఉమ్మడి ఆత్మకూరు మండలంలో మున్సిపల్ కార్యాలయాల వద్ద వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నామినేషన్లు సమర్పిస్తున్న సమయంలో ఆత్మకూరు సిఐ శివకుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచి అభ్యర్థులు తమ కార్యకర్తలను ఎప్పటికప్పుడు పునసమీక్షించుకుంటూ అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో అభ్యర్థులే బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐ హెచ్చరించారు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలో ఎన్నికల సజావుగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు.

# వైద్య విద్యార్థికి పాలమూరు రెడ్డి సేవా సమితి ద్వారా ఆర్థిక చేయూత



వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న పాలమూరు రెడ్డి సేవాసమితి సభ్యులు

**మహబూబ్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా బండగొండ గ్రామ వాసి శ్రీ సుదర్శన్ రెడ్డి తేజస్వినిల కుమారుడు టి. సాయిసాత్విక్ రెడ్డి వైద్య విద్యార్థికి 2 వ సంవత్సరం ఫీజు నిమిత్తం గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.50 వేల చెక్కును గురువారం విద్యార్థి తల్లి తేజస్వినికి పాలమూరురెడ్డి సేవాసమితి, ఉమ్మడి జిల్లా ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి,కోశాధికారి మల్లు నర్సింహరెడ్డి, ప్రచారకార్యదర్శి నల్లమద్ది సురేందర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, మహిళా కమిటీ అధ్యక్షులు మల్లు సరస్వతమ్మ, సలహాదారు వరలక్ష్మి పాల్గొన్నారు.

# యాప్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ

◆ మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్

**ఉప్పునుంతల, జనవరి29 ప్రభాతవార్త:** యూరియా కావలసిన రైతులు యాప్ ద్వారా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. జిల్లాలో ఎరువుల పంపిణీ కార్యక్రమం యాప్ డౌన్లోడ్ చేసుకొని చేసుకోవాల్సిందిగా రైతులకు వివరించారు. రైతుకు ఫోన్ నెంబరు లింకు లేకపోతే ఈ వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి ఫోన్ నెంబర్‌ను అప్డేట్ చేసుకోవాల్సిందిగా రైతులకు వివరించారు. రైతులు యూరియా బుకింగ్ యాప్‌ను వాడవల్సిందిగా ఆయన పేర్కొన్నారు. ఎప్పుడుఎవరి దగ్గర ఎంత యూరియా బ్యాగులు వస్తున్నాయో గ్రూపుల్లో తెలియజేయడంతో పాటు మీలాగిన్ లో రాష్ట్ర మొత్తంలో ఎన్ని ఉన్నాయి. మన జిల్లాలో ఎన్ని ఉన్నాయ్ అనేది స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. రైతులు ఆధారపడకుండా ఎక్కడైనా ఇబ్బంది ఏర్పడితే ఆ పరిధిలో ఉన్న వ్యవసాయ విస్తీర్ణం అధికారులు ,డీలర్లు నిరంతరం అందుబాటులో ఉంటారని ఎఓ రమేష్ వివరించారు.

# విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

## ప్రాథమిక పాఠశాల స్థాయి సముదాయ సమావేశంలో జిహెచ్ఎం సురేష్



పాఠశాల స్థాయి సముదాయ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జనవరి29 ప్రభాతవార్త:** స్థానిక పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దామరగిద్దలో గురువారం ప్రాథమిక పాఠశాల స్థాయి సముదాయ సమావేశం జిహెచ్ఎం సురేష్ సమక్షంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిహెచ్ఎం సురేష్ మాట్లాడుతూ ఎఫ్ఎస్ఎల్ (ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ) సర్వేను ఫిబ్రవరి నెల చివరి వారంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేను దృష్టిలో ఉంచుకుని 2వ, 3వ తరగతి విద్యార్థులకు ఆయా సామర్థ్యాలలో ప్రత్యేక శిక్షణ (తర్ఫీదు) అందించాలని సూచించారు. ప్రతిరోజూ తప్పనిసరిగా మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు 2వ, 3వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఫిబ్రవరి 7వ తేదీన ప్రత్యేక తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, పిల్లల చదువుపై తల్లిదండ్రుల చొరవ, రోజూ హోమ్‌వర్క్ పరిశీలన, విద్యార్థుల రీడింగ్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయుల అంకితభావం, చొరవ వల్ల పాఠశాలతో పాటు మండలం కూడా ఎఫ్ఎస్ఎల్ సర్వే, ఎస్‌సీఆర్‌టీ సర్వేల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తాయని ఆశాభావంవ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల హెచ్ఎంలు చందు జమన్, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్, సునీత బాయి, రాధిక, ఉపాధ్యాయులు, అలోకిత్ కోఆర్డినేటర్ యదునందన్, రిసోర్స్ పర్సన్స్ రమేష్ సార్, బాలాజీ సార్, శంకరప్ప, సీఆర్పీ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.


# భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

## పలువురికి తీవ్ర గాయాలు

**ఖిల్లాగణపురం జనవరి29, ప్రభాతవార్త:** భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ పలువురికి తీవ్ర గాయాలు. ప్రత్యక్ష సాక్షులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం. మండల పరిధిలోని మల్కిమియన్పల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 164లో వెంకటంపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు 30ఏళ్ల క్రితం భూమి కొనుగోలు చేశారు.అప్పుడు అమ్మిన రైతుల వారసులు తమకు ఇంకా ఆ సర్వే నంబర్లో పొలం వస్తాదంటూ గత ఆరు నెలలుగా తగాదాపడుతున్నారు. గురువారం భూమియజమానిగడ్డి జొన్నలు వేద్దామని పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నుతుండగా తమకు ఈ పొలంలో భాగము ఉందంటూ మల్కిమియన్ పల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఎల్లారెడ్డి సత్తిరెడ్డి మేఘారెడ్డి శ్రీనివాసరెడ్డి ఐదుగురు కలిసి ట్రాక్టర్ను అడ్డుకున్నారు. మాట మాట పెరిగి సిద్ది శేషయ్య, పరమటి చెన్నయ్య మరికొందరు బంధువులు కలిసి అడ్డుకున్న ఐదుగురుపై దాడి చేసి కొట్టారు. ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో వనపర్తి ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు ఎస్సై వెంకటేష్.తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# పేదలకు సహాయనిధిగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**నవాబుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** పేదలకు సహాయనిధిగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఉపయోగపడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తెలుగు లక్ష్మయ్య అన్నారు. యనుమను గండ్ల గ్రామానికి చెందిన విజయలక్ష్మి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం గ్రామ ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న అనిరుద్ రెడ్డి, సీఎం రిలీఫండ్ నుండి రూ. 59 వేల చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు కాముని పల్లి శేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ తెలుగు లక్ష్మయ్య, గ్రామ ప్రజా ప్రతినిధులు హమీద్,రాజు,బాలయ్య, రామస్వామి, ఆంజనేయులు సమక్షంలో విజయలక్ష్మి భర్త యాదయ్యకు చెక్కును అందించడం జరిగింది.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం సహాయంగా నిలిచిన గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

## యూరియా బుకింగ్ యాప్ ద్వారా

# రైతులు యూరియాను కొనుగోలు చేయాలి

◆ వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్

**వీపనగండ్ల జనవరి 29, ప్రభాతవార్త:** రైతులు యూరియాను కొనుగోలు చేయాలి అంటే యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని వీపనగండ్ల వ్యవసాయ అధికారి డా. డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. గురువారం నాడు యూరియా బుకింగ్ యాప్ వీపనగండ్ల కలవరల డీలర్ షాప్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యూరియా బుకింగ్ చేసుకున్న యూరియా యూరియా బస్తాలను ఏ ఫర్టిలైజర్ షాప్ కైతే బుకింగ్ చేసుకుంటారో ఆ షాపు దగ్గర కొనుగోలు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ యాప్ బుకింగ్ విధానం గురువారం నుండి ప్రారంభం కావడం జరిగింది అని దీన్ని రైతులు గమనించి యాప్ల ద్వారా బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. తనకు దగ్గరలో ఉన్న డీలర్లతోపాటు జిల్లాలో ఎక్కడైనా యూరియా బస్తాలను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. యాప్ ద్వారా మండలాలలో డీలర్ల వద్ద ఉన్న యూరియా బ్యాగుల సమాచారం తెలుసుకోవచ్చని ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఇందుకు సంబంధించి రైతు మొబైల్ నెంబర్ పట్టా పాస్ బుక్ నెంబర్ సహాయంతో యాప్‌లో యూరియా బుక్ చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. బుక్ చేసుకున్న వెంటనే తన మొబైల్ నెంబర్ కు సమాచారంతోపాటు బుకింగ్ కోడ్ నెంబర్ వస్తుందని ఆ కోడ్ నెంబరు చెప్పి తాను బుకింగ్ చేసుకున్న డీలర్ వద్ద 24 గంటల లోపు యూరియా బ్యాగులు కొనుగోలు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒక ఎకరం వరకు విస్తీర్ణం ఉన్న రైతులకు ఒకేసారి యూరియా ఇవ్వబడుతుందని ఐదు ఎకరాల ఉన్న రైతులకి రెండు తపాలవారికి సరిపడ్డయూరియా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు రైతులు యూరియా కొరకు క్యూ లైన్‌లో వేచి ఉండడం ఉండదని ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. ప్రతి ఫర్టిలైజర్ షాపుల దగ్గరఒక వాలంటీర్ను నియమించడం జరుగుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవడం జరుగు తుందనిఆయన తెలిపారు. ప్రతిరైతు కూడా దీన్ని ఉపయోగించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో టాకేశ్వర్ గౌడ్ ఏఈఓ అభిలాష్, రైతులు పాల్గొన్నారు.



యూరియా బుకింగ్ యాప్ రైతులకు వివరిస్తున్న ఏవో డాకేశ్వర్ గౌడ్

# బాల బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

◆ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అశోక్ శ్యామల

**నారాయణ పేట, జనవరి29 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లాలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం సందర్భంగా స్మైల్ టీం, పోలీస్‌శాఖ, చైల్డ్ లైన్, జిల్లా బాలలసంరక్షణ విభాగం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణ మండలంలోని పలు ఇటుక బట్టీలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో మహారాష్ట్ర, ఒడిశారాష్ట్రాలకు చెందిన ముగ్గురు చిన్నారులను గుర్తించి రక్షించారు. రక్షించిన పిల్లలను పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరు పరిచారు. కమిటీ సభ్యులు పిల్లలు, వారి తల్లిదండ్రులు,ఇటుకబట్టీ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, పిల్లలనుపనుల్లో పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం-తప్పిపోయిన,వలస వచ్చిన లేదా బలవంతంగా పనుల్లో నిమగ్నమైన పిల్లలను గుర్తించిరక్షించడం ఇప్పటివరకు నారాయణపేట జిల్లాలో సుమారు 70 మంది పిల్లలను ఇటుక బట్టీలు, బైక్ రిపేర్‌షాపులు, ఇతరపని ప్రదేశాల నుండి పోలీసులు రక్షించారు.వారి పునరావాసం కోసంసీడబ్ల్యూసీ జిల్లా బాలల సంరక్షణ విభాగానికిఆదేశాలుజారీ చేసింది. నారాయణపేట జిల్లాకు ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలతో పాటు గద్వాల్ జిల్లా నుండి ఎక్కువగా వలస వచ్చిన పిల్లలు పనుల్లో నిమగ్నమై ఉన్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అశోక్ శ్యామల మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకుంటే చైల్డ్ అండ్ అడోలసెంట్ లేబర్ ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్-2016ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చట్టం ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలుశిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందిన వెంటనే 2 గంటల్లోపు రెస్క్యూ చర్యలు చేపడతామని తెలిపారు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కూడా బాలల రక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.




కౌన్సిలింగ్ ఇస్తున్న సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అశోక్ శ్యామల

# ఆరోగ్యమే మహాభాగ్యం

**బిజినేపల్లి, జనవరి29 ప్రభాతవార్త:** బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధులను ఎదిరించవచ్చునని నాగర్ కర్నూల్ జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా.రఫీక్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం నాడు క్షయ వ్యాధి రోగులకు ఎస్బిఐ సౌజన్యంతో, భవిష్య భారత్ ఆధ్వర్యంలో డ్రై న్యూట్రిషన్ కిట్లు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరానికి తిమ్మాజీపేట, ఆవంచ, లట్టుపల్లి, బిజినేపల్లి,పాలెం ఆరోగ్య కేంద్రాలపరిధిలోని క్షయ వ్యాధి రోగులకు బలవర్ధకమైన ఆహారాన్ని గత ఐదు నెలలుగా అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా న్యూట్రిషన్ కిట్లు అందజేసిన అనంతరం ప్రోగ్రాం అధికారి డా. రఫీక్ మాట్లాడుతూ టీబి రోగులకు మందులతో పాటు, పౌష్టికాహారం కూడా అత్యంత కీలకమైనదని అన్నారు. సమతుల ఆహారం లేకుండా మందులు ఒక్కదానితో టీబీ నయం కాదని, ప్రతి ఒక్కరూ తమకున్న దానిలో గుడ్డు, పాలు,పండ్లు, ఆకుకూరలు, మాంసం, వంటి ఆహారాలను భుజించినట్లయితే టీబి రోగి బలంగా తయారవుతాడని, తద్వారా వ్యాధి నయమవుతుందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మందులువేసుకుంటూ,పూర్తికాలో చికిత్స తీసుకోవాలని సూచించారు. రోగి ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా మందులు వేసుకోవడం, వైద్య ఆరోగ్య విజ్ఞానాన్ని కలిగి ఉండడం అలవాట్లు కలిగి ఉంటే వారి నుండి వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రఫిక్ తో పాటు, ఆరోగ్య కేంద్రం డా. నరేష్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మినహాజ్, ఎంపిహెచ్ఈఓ నరేందర్, భవిష్య భారత్ మేనేజర్ గోపి, సూపర్‌వైజర్లు గంగా, శ్రీనివాసులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.




డ్రై న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న దృశ్యం

# భూత్పూర్ మున్సిపాలిటీలో రెండో రోజు 16 నామినేషన్లు దాఖలు

◆ బీజేపీ-8, కాంగ్రెస్-1, బీఆర్ఎస్-4, స్వతంత్రులు-3

**భూత్పూర్,జనవరి 29,ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికలకు రెండో రోజుగురువారం అట్టహాసంగా నామినేషన్లు దాఖలయ్యాయి.రెండో రోజు మొత్తం 16నామినేన్లు వివిధ పార్టీల నుంచి దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ పి చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఇందులో 8నామినేషన్లు బీజేపీ నుంచి,4నామినేషన్లు బీఆర్ఎస్ నుంచి,కాంగ్రెస్ నుంచి ఒకటికాగా,స్వతంత్ర అభ్యర్థుల నుంచి ముగ్గురు మొత్తం 16నామినేషన్లు స్వీకరించినట్లు కమిషనర్ పి చంద్రశేఖర్‌రావు తెలిపారు.ఒకటి,తొమ్మిది,పదో వార్డుల నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని కమిషనర్ తెలిపారు .రెండో వార్డు నుంచి రెండు నామినేషన్లు దాఖలు కాగా,ఇందులో ఒకటిబీజేపీ,మరొకటి ఇండిపెండెంట్ అభ్యర్థి.మూడో వార్డు నుంచి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి.ఇందులో ఒకటి బీజేపీ, ఇంకొకటి కాంగ్రెస్,ఒకటి బీఆర్ఎస్ కాగా,ఒకటి స్వతంత్ర అభ్యర్థి తమ నామినేషపన్లు దాఖలు చేశారు.ఐదోవార్డు నుంచి ఒకే ఒక నామినేషన్ వచ్చింది.బీజేపీ అభ్యర్థి తన నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.ఆరో వార్డు నుంచి రెండు నామినేషన్లు దాఖలు చేశారు.బీజేపీ,బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కటిగా నామినేషన్ దాఖలు అయ్యాయి.ఏడోవార్డు నుంచి రెండు నామినేషన్లుదాఖలయ్యాయి.బీఆర్ఎస్ నుంచి ఒకటి, బీజేపీ నుంచి మరొకటి నామినేషన్ దాఖలైనట్లు కమిషనర్ పి చంద్రశేఖర్‌రావు తెలిపారు.ఎనిమిదో వార్డు నుంచి మొత్తం మూడు నామినేషన్లు దాఖలుకాగా,ఇందులో రెండు బీజేపీ రెండు,బీఆర్ఎస్ నుంచి ఒకటినామినేషన్ దాఖలుచేశారు.తొలిరోజు ఒకస్వతంత్ర నామినేషన్ దాఖలు కాగా,రెండో రోజు 16నామినేషన్లను కలిపి మొత్తం 17నామినేషన్లుదాఖలైనట్లు కమిషనర్ తెలిపారు.ఈ రోజు దాఖలు చేసిన నామినేషన్లలో బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండిఫారూక్‌కాగా,మరో అభ్యర్థి బీజేపీ జిల్లా నాయకుడు కెంద్యాల శ్రీనివాస్(ఐదిండ్లశ్రీను) ఉన్నారు.ఎనిమిదోవార్డుఎండి ఫారూక్, ఆరోవార్డు నుంచి కెంద్యాల శ్రీనివాస్,ఒకటోవార్డు సిద్దయ్యపల్లి నుంచిరాముతన నామినేషన్ వేశారు.ఇక నామినేషన్ల చివరిరోజైన శుక్రవారం(30వ తేదీ)విరివిగానామినేషన్లు దాఖల య్యే అవకాశాలున్నాయి.చైర్మన్ పదవీ ఎస్టీ జనరల్‌కు కేటాయించ డంతో పదవీని ఆశిస్తున్న అధికార పార్టీ అభ్యర్థి ఎం బాలకోటి(బాలు), వైఎస్ చైర్మన్ పదవీని ఆశిస్తున్న అధికార,ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశముంది.

# కేసీఆర్ కీర్తిని దిగజార్చాలనే కుట్రలో భాగమే సిట్ నోటీసులు

గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బాసు హనుమంతు నాయుడు

**గద్వాల, జనవరి 29, ప్రభాతవార్త:** బిఆర్ యస్ పార్టీ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీర్తిని దిగజార్చే కుట్రలో భాగంగానే సిట్ నోటీసులు పంపారని గద్వాల నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు వంటి నాయకులకు సిట్ నోటీసులు ఇచ్చి విచారణలు జరిపిన తర్వాత,ఇప్పుడు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడం కేవలం రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికేనని, బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచడానికి మాత్రమే అనిహనుమంతు నాయుడు ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధికి చేసిన అద్భుత కృషిని ,రైతు సంక్షేమం,యువత ఉపాధి, మహిళల సాధికారత వంటి విప్లవాత్మక పథకాలను మరచిపోయి, కేవలం రాజకీయ ద్వేషంతో ఇలాంటి కేసులను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు వైఖరిని ఖండిస్తున్నానన్నారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు,ప్రజల సంక్షేమానికి అంకితమైన నాయకుడు,ఆయనపై ఇలాంటి ఆరోపణలు,నోటీసులు పూర్తిగా రాజకీయ కుట్రలే అని స్పష్టంగా తెలుస్తుంది అని పేర్కొన్నారు.



# బిజెపి మొదటి జాబితా విడుదల చేసిన ఇంఛార్జ్ బాబురెడ్డి

**గద్వాల జనవరి29, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని 37వార్డులకు గాను 24 వార్డులకు సంబంధించి బీజేపీ అభ్యర్థుల మొదటి జాబితాను బిజెపి జిల్లా ఇంచార్జి బాబురెడ్డి విడుదల చేశారు.3వ వార్డు బీసీ జనరల్ జి. పాండు,4వ వార్డు ఎస్సీ మహిళ ఎస్ .రూబేక, 5వ వార్డు జనరల్ బి.నరసింహులు,6 వ వార్డు ఎస్సీ జనరల్‌శాలన్న,7వవార్డు జనరల్ కే.హరిశంకర్,8వ వార్డు బీసీ మహిళజయలక్ష్మి, 9వవార్డు జనరల్ ఎస్. శ్రీమన్నారాయణ,10 వ వార్డు జనరల్ మహిల ఏ.శిల్ప,14వ వార్డు జనరల్ తిమ్మన్న.15వ వార్డు బీసీ మహిళ లక్ష్మీ,16 వ వార్డు జనరల్ మహిళ సమత,17 వ వార్డు జనరల్ కే . మానస, 18 వ వార్డు బిసి మహిళ కే.అనురాధ.19వ వార్డు బీసీ జనరల్ టి. రామాంజనేయులు,20వ వార్డు బీసీ మహిళ కె . మాధవి.26వ వార్డు జనరల్ మహిళ టి. క్రిష్ణ వేణి,28వ వార్డు జనరల్ అమర్నాథ్,31వ వార్డు ఎస్సి మహిళ జె. రుతమ్మ,32వ వార్డు జనరల్ మహిళసద్దల జ్యోతి ,33వ వార్డు బిసి. మహిళ బండల పద్మావతి,34 వ వార్డు బిసి. మహిళ బండల రామలక్ష్మి,35వ వార్డు జనరల్ వీర ప్రకాష్, 36వ వార్డు జనరల్ మహిళజయశ్రీ రజక,37వ బీసీ మహిళ , మంజుల.ను ఎంపిక చేశారు.



# తపస్ ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



తపస్ ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జనవరి 29 ప్రభాతవార్త:** పాఠశాల సముదాయ కార్యక్రమంలో భాగంగా దామరగిద్ద మండలంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు సురేష్ చేతుల మీదుగా తపస్ దామరగిద్ద ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా, సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అంబరీష్, కర్ణ,రాష్ట్ర బాధ్యులు గుంపు బాలరాజ్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్, కనకప్ప, భాస్కర్‌రెడ్డి ,శ్రీనివాసులు, మండల బాధ్యులు శంకరప్ప, విశ్వేశ్వరయ్య,భరత్,నరేష్,సౌజన్య,శ్రావణి,నరేష్,అరుణ,అంబిక, సంజీవ్, నరేష్,చెన్నప్ప,తిరుపతిరెడ్డి, శశిపాల్,లచ్చిరాం,లక్ష్మి వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తా

◆ కంసానిపల్లి సర్పంచు చీమర్ల లలిత



కంసానిపల్లిలో పైపు లైన్ మరమ్మతు పనులు చేపట్టిన గ్రామపంచాయతీ సిబ్బంది

**ఉప్పునుంతల, జనవరి29 ప్రభాతవార్త:** గ్రామంలో తాగునీరు ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తామని నీటిని వృధా చేయకుండా ప్రజలు సహకరించాలని సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను నివారించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కంసానిపల్లి గ్రామ సమీపంలోని ఓవర్ హెడ్ ట్యాంకు దగ్గర పైపు లైన్ మరమ్మతు పనులు చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో మరమ్మతు పనులను సర్పంచు లలిత దగ్గరుండి పని చేయించారు. గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రత్యేకచొరవ తీసుకొని తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా తీసుకుంటున్న చర్యల పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉత్తమ ఎస్సైగా, ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు పొందిన వారికి సన్మానం

**శ్రీరంగాపూర్, జనవరి 29 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల ఎస్సై హిమబిందు మండల వ్యవసాయ అధికారి హైమావతి ఉత్తమ అవార్డులను పొందిన సందర్భంగా శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, రామచంద్రయ్య అభినందనలు తెలియజేస్తూ వారిని శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, రామచంద్రయ్య, తెలుగు విష్ణు, బహుజన రమేష్, వార్డు మెంబర్ నవీద్, శేఖర్, బొక్కలయ్య, రామరాజు, అబ్దుల్ సమీర్, రాజ వర్ధన్, ఆంజనేయులు, చంద్రశేఖర్, సంపత్ పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష తులసీ అర్చన



లక్ష తులసీ అర్చనలో పాల్గొన్న భక్తులు

**బిజినేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం లక్ష తులసీ అర్చన ఉత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. సివి శేషారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా వట్టెం వెంకన్న సన్నిధిలో నిర్వహించే ఈ ఉత్సవాలు దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, నరసింహాచార్యులు,నవీన్ స్వామి,తివారి అర్చక బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తులసి దళాలతో స్వామి అమ్మవార్ల ఉత్సవంలో పాల్గొన్నారు. దేవస్థాన వ్యవస్థాపక ట్రస్టీ సందడి ప్రతాప్ రెడ్డి దంపతులు, వికాస తరంగిణి ఉమ్మడి జిల్లా సమన్వయకర్త బండారురాజశేఖర్,భరత్, చంద్రారెడ్డి, గుబ్బ సత్యం పాల్గొన్నారు.

# బీడీ యజమాన్యానికి సమ్మె నోటీస్



సమ్మె నోటీసును అందజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

**చిన్న చింతకుంట, జనవరి 29 ప్రభాతవార్త:** 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా గురువారం కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వస్తాద్ బీడీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు దేవదానం, వేణుగోపాల్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో పాటు విద్యుత్ సవరణ చట్టం 2025 ఉపసంహరించుకోవాలని, పేదలకు పని కల్పిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను సవరించి పెంచిన వేతనాల గెజిట్ వెంటనే అమలు చేయాలన్నారు. 1000 బీడీలకు రూ.600 కూలీ పెంచాలనివారు డిమాండ్ చేశారు. పీఎఫ్ తప్పులను సరిచేసి ఈఎస్ఐ, ఆరోగ్యభీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించిన జిల్లా ఇన్స్‌పెక్షన్ ప్యానెల్ టీం

**బిజినేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లాస్థాయి ప్యానెల్ ఇన్స్‌పెక్షన్ టీం మెంబర్స్ నిరంజన్, శివశంకర్, బాలగోపాల్ సందర్శించారు. పాఠశాలను సందర్శించినప్పుడు ఉండవలసిన రిజిస్టర్లు, రికార్డ్స్ గురించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, రిసోర్స్ పర్సన్స్ శివకుమార్, రాజు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# భూగర్భ జల వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత

## ● గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

**గద్వాల జనవరి29, ప్రభాతవార్త:** భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని, నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరిబాధ్యత అనిజిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నదీ జలాల అభివృద్ధి, గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు, క్షేత్ర, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాలను సంరక్షించుకోవడంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధిత శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని, వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి జల వనరులను కాపాడుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి, నిర్వహించడానికి ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి నది జలాలను ఒడిసి పట్టుకున్నట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, తదితర నిర్మాణాలు ఉపయోగపడతాయన్నారు.



బుక్లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వేసవిలో నల్లాల ద్వారా నీటి సరఫరా తగ్గిపోతోందని అలాంటి సమయంలో భూగర్భ జలాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉందన్నారు. విదేశాల్లో నీటి సంరక్షణకు అనుసరిస్తున్న పద్ధతులు సాంకేతికతతో ముడిపడి ఉంటాయని, మనదేశంలోనూ ఈ విషయంలో పెద్దఎత్తున అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు, ఇలాంటి శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు సద్వినియోగం చేసుకొని జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు సంబంధిత అధికారులు,సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ కృష్ణ, తుంగభద్ర నదుల మధ్యన ఉన్న మన జోగులాంబ గద్వాల జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించుకోవడానికి నదుల నీటి వినియోగంపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. జిల్లాలోని ప్రజలకు భూగర్భ జలాలను కాపాడుకునే విషయంపైశిక్షణ తీసుకున్న వారందరూ అవగాహన కల్పించాలని సూచించారు.సీజీడబ్ల్యూబి (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు) రీజనల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ సాంకేతికపరంగా భూగర్భ జలాలను కాపాడుకోవడం, వీటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకునే విషయంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని, ఫలితంగా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను, జిల్లా రీఛార్జ్ మ్యాపులను అతిథులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిజిడబ్ల్యూబి శాస్త్రవేత్తలు మాధవ్, వెంకటగిరి, యాదయ్య, జిల్లా భూగర్భ జల శాఖ డీడీ మోహన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల్లో వ్యక్తిపై దాడి

### ■ పరిస్థితి విషమం



దాయాదుల దాడిలో తీవ్ర గాయాల పాలైన ఫయాజ్

**బిజినేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:** భూ తగాదాలు, పాత కక్షల కారణంగా ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన కారుకొండ గ్రామంలో చోటుచేసుకుంది. కారుకొండ గ్రామ శివారులో పొలందున్నే క్రమంలో ఎండి ఖలీల్, కలీముల్లాల చిన్నాన్న ఖదీర్ కుమారుడు ఫయాజ్‌తో గొడవ పడి వ్యవసాయ పనిముట్లు తీసుకొని దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో ఫయాజ్ తీవ్ర గాయాల పాలుకాగా గ్రామస్తులు ప్రైవేట్ వాహనంలో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్న ఫయాజ్ ను హైదరాబాద్ తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటనపై బాధిత కుటుంబం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. శ్రీనివాస్ తెలిపారు.

## బోరు పైపులైన్ విషయంలో తగాదా

### కేసు నమోదు చేసిన పోలీసులు

**ఖిల్లాగణపురం జనవరి 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్కనపల్లి తాండకు చెందిన కేతావత్ భీమ్లా నాయక్ మరియు కేతావత్ దేవిజ మధ్యన వ్యవసాయ భూమిలో పైపులైను బోరు మోటార్ విషయంలో తగాదాలు ఉన్నాయని గురువారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో భీమ్లా నాయక్ తన వ్యవసాయ పొలంలో చెట్లు కొడుతుండగా దేవిజా నాయక్ అసభ్య పదజాలంతో దూషించగా అతని కుమారుడు కూడా ఇద్దరు కలిసి దీవిజాలు పట్టుకొని రాళ్లకేసి బాధరంతో భీమ్లా నాయక్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గతంలో ఉన్న పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా దాడి చేసి కొట్టారని ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని యువతి మృతి

**దామరగిద్ద, జనవరి 29 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామానికి చెందిన కొత్త మాలే భగవంతు కూతురు శిరీష (16) తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ, ఆ బాధ తట్టుకోలేక 28.01.2026 సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో తన ఇంటిలో దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై ఆమె తండ్రి కొత్త మాలే భగవంతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దామరగిద్ద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పి.రాజు తెలిపారు.

## ఎనిమిది లీటర్ల మద్యం పట్టివేత



అలంపూర్‌లో పట్టుబడిన మద్యం సీసాలు

**అలంపూర్ జనవరి 29, ప్రభాతవార్త :** 8లీటర్ల మద్యం పట్టుకున్నట్లు అల్లంపూర్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆలంపూం "మున్సిపాలిటీ ఎన్నికలు షెడ్యూలు వెలువడడంతో ఈనెల 28వ తేదీ నుండి మద్యం అక్రమంగా ఎక్కడికి తీసుకు వెళ్లాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తనిఖీలు నిర్వహి స్తుండగా గురువారం రోజు హరిత తెలంగాణ టూరిజంనందు అక్రమంగా మద్యంను తీసుకు వెళుతున్న కాషాపురం గ్రామానికి చెందిన మోలాలి అనే వ్యక్తి నుండి ఎనిమిది లీటర్ల మద్యం పట్టుకున్నట్లు వీటి విలువ సుమారు 8900 రూపాయలు ఉంటుందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.ఎవరైనా అక్రమంగా మద్యంను తీసుకు వెళ్లినట్లు తనిఖీలు దొరుకుతే అట్టి వారిపై కేసు నమోదు చేస్తామని అన్నారు.

## రాకపోకలకు తొలగిన ఇబ్బందులు



రోడ్డుపై మట్టి వేసి రాకపోకలకు అనువుగా మార్చిన దృశ్యం

**నాగర్‌కర్నూల్, జనవరి 29 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని పాపగల్ గ్రామ దుందుభి వాగులో రాకపోకలకు ఇబ్బందులు తీరాయి. వర్షాకాలంలో వాగు ఉధృతంగా పారిన నేపథ్యంలో రోడ్డు రాళ్లు వాగుఉధృతికి కొట్టుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. ఇబ్బందులను గమనించిన సర్పంచ్ సాల్వాది కురుమయ్య డిప్యూటీ సర్పంచు షేక్ జలీల్‌రోడ్డును తాత్కాలికంగా మట్టివేసి రాకపోకలకు ఇబ్బందులను తొలగించారు. రోడ్డు మరమ్మత్తు చేయించిన పాపగల్ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్చర్లలో సీఎం దిష్టిబొమ్మ దహనం

**జడ్చర్ల, జనవరి29 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జడ్చర్లలో బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ కూడలి దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి తమ పాలనను నిరూపించుకోవాలి కానీ ఇలా కక్షపూరితంగా కేసులుపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయరాదని కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు సత్వరమే ప్రారంభించాలి

## ● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**ఉప్పునుంతల, జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలోని రాయచూరు గ్రామంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు గత సంవత్సరంనర కాలం క్రితం శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాయిచేడ్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 61/1 లో ప్రభుత్వ భూమి25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలని శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. స్థల పరిశీలన సందర్భంగా పాఠశాలకు అవసరమైన రహదారి సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.నిర్మల పనులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ముందుగానే కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయిలో నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో అత్యాధునిక హంగులు, ఆధునిక వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.నిర్మాణ పనులు నాణ్యత లోపించకుండా చూడాలని, నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



రాయిచేడ్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

అలాగే నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి భూవివాదాలు, పరిపాలన అడ్డంకులు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాజెక్టు సజావుగా పూర్తయ్యేంతవరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో విద్యామౌలిక వసతులఅభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన నివాస,విద్యా అందించడమే లక్ష్యంగా జిల్లా పరిపాలన కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో పాటు అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారి యాదగిరి, ఉప్పునుంతలతహసిల్దార్అద్దంకిసునీత, సర్వేయర్ హామీదోదిన్, జిపిఓ సతీష్ కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**గద్వాల జనవరి 29, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,మంచి ఫలితాలు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రత్యేక ప్రేరణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సారి జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు 100 ఫలితాలు సాధించే దిశగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ సొంత పిల్లలా భావించి ఇంగ్లీష్, హిందీ, గణితం, సైన్స్ సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు ఎలాసాధించాలి అనే అంశాలను వివరం



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



ప్రేరణ తరగతులకు హాజరైన విద్యార్థులు

గా తెలియపరచాలన్నారు. జిల్లాలోని 10వతరగతి చదువుతున్న సుమారు 500 మంది విద్యార్థులు ఈ ప్రేరణ తరగతుల్లో పాల్గొనడం జరుగుతుందని, విద్యార్థులందరు ఈ ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకొని వంద శాంతం ఫలితాలను సాధించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహకంగా మొదటి బహుమతి: రూ. 5,016/రెండవ బహుమతి: రూ.3,016/మూడవ బహుమతి:రూ.2,016/ఈ బహుమతులను స్వయంగా విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుషిత, డి ఈ ఓ విజయలక్ష్మి, డిబిసిడిఓ అక్బర్ పాషా, సమావేశ నిర్వహణ అధికారి రవీంద్రధీర, అలాగే ఉపాధ్యాయులు జయపాల్‌రెడ్డి, సుమలత, కృష్ణ కుమార్, సుభానీ మరియు జిల్లా వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాని నిరసిస్తూ ర్యాలీ

## నల్ల బ్యాడ్జిలు ధరించి మాజీ ఎమ్మెల్యే నిరసన

**మక్తల్ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కేసీఆర్ కు నోటీసులు అందజేయడాన్ని నిరసిస్తూ మక్తల్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు నల్లజెండాలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం నివాసం నుండి నారాయణపేట క్రాస్‌రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చావు అంచులకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినందుకు కేసిఆర్ కు సిట్ నోటిసులు చేస్తున్నారని అని రామ్మోహన్‌రెడ్డి మండి పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసులో జైలుకు వెళ్లి వచ్చిన నిందితుడని అలాంటి వ్యక్తి అవినీతి మచ్చలేని వ్యక్తి కేసీఆర్ కు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతీకార చర్యలో భాగంగా సిట్ నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి నోటీసులకు భయపడే నైజం బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేడు ఫోన్‌ట్యాపింగ్ చేయటం లేదా అనిఆయన ప్రశ్నించారు. అక్రమ కేసులతో అణచివేయాలని చూస్తే ఈ రాష్ట్రం అగ్ని గుండం అవుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి స్పందించారు. సిట్ నోటీసులకు సరైన సమాధానం చెప్తామని స్వచ్ఛంగా అధినేత బయటికి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తశ్రీనివాస్ గుప్తా, మక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు, నాయకులు కొత్త కాపు గోవర్ధన్‌రెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్ మొగులప్ప, జుట్ల శంకర్, చందాపూర్ అశోక్‌గౌడ్, జె. సాగర్, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### కంసానిపల్లి నుంచి చింతపల్లి నుంచి వెళ్లే మార్గంలో

# రెండు వాహనాలు బోల్తా

**ఉప్పునుంతల, జనవరి29 ప్రభాతవార్త:** అచ్చంపేట నుంచి ఉప్పునుంతల, కంసానిపల్లి , డిండి చింతపల్లి మీదుగా కల్వకుర్తి, హైదరాబాద్‌కు వెళ్లే మార్గం కావడంతో రద్దీగా ఉండే ఈ మార్గంలో వేర్వేరు సమయంలో రెండువాహనాలు బోల్తా పడ్డాయి కాని ఎలాంటి ప్రమాదాలు జరగలేదు. దుందుభి వాగు నుంచి హైదరాబాద్ కి వెళ్తున్న ఇసుక టిప్పర్, వేరుశనగ విత్తనాలతో వెళ్తున్న మారుతి టాటా వ్యాను వేరుశనగ విత్తనాల లోడ్ తో అతివేగంగా వెళ్తూ బోల్తా పడింది.ఈ సంఘటనలు వేర్వేరు సమయంలో జరగడం, ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.రాత్రి వేళల్లోఈ చీకటి వ్యాపారం చేసేవారు త్వరి తగతిన చేరుకోవాల్సిన ప్రాంతాన్ని చేరుకోవాలనే తాపత్రయంతో అతివే గంతో బోల్తాపడ్డాయి. ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ కంసానిపల్లి గ్రామ శివారులో ఉన్న హాజీపూర్



కంసానిపల్లి నుంచి చింతపల్లి ప్రధాన రహదారిలో బోల్తా పడిన వేరుశనగ విత్తనాల వాహనం



బోల్తాపడిన టిప్పర్‌ను నెట్టుతున్న భారీ యంత్రం ( క్రేన్)

, చింతపల్లి ప్రధాన రహదారిలో ఉన్న మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడగా. మాఫియా దారులు రాత్రికి రాత్రే రెండు భారీ ఎత్తున కలిగిన యంత్రాలు (క్రైన్)లు తీసుకొచ్చి పడిపోయిన ఇసుక టిప్పర్ ను యథా స్థానంలో నిలబెట్టారు. అదేమార్గంలో అనుమతి లేకుండా వెళ్తున్న వేరుశనగ విత్తనాల లోడ్ కలిగిన టాటా ల్యాండ్‌వ్యాన్ బోల్తాపడింది. ఎవ్వరికి అక్కడ ఎలాంటి అపాయంకాకపోవడంతోఅందరూ ఊపిరి పీల్చుకున్నారు. నిత్యంఈ మార్గంగుండా అక్రమదారుల రవాణాకు అంతు లేకుండా పోతుందని, నివారించే వారులేక ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఈ ప్రాంత వాసులు వాపోయారు. ఇప్పటికైనా నిఘా విభాగాలు అక్రమ రవాణా పట్ల చెక్ పెట్ట వలసిన అవసరం ఎంతైనా ఉంది.

# వెండి నాగాభరణం అందజేసిన పాలెం పూర్వ విద్యార్థి

**బిజినపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** పాలెం శ్రీఅలవేల్‌మంగసమేత వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అనుసంధానం ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి పాలెం పూర్వవిద్యార్థి హైదరాబాద్ వాస్తవ్యులు కుంభారతి మోహన్ బాబు,ఇందిర దంపతులు ఒక కిలో ఒక వంద యాభై అయిదు వందల గ్రాముల వెండి నాగపడగ ఆభరణంను ఆలయ అర్చకులు కేవీ చక్రపాణికి ఆలయంలో అందజేశారు. కుంభారతి ఇందిర మోహన్ బాబు కుమారులు రవిబాబు, మమత, రఘుబాబు, దీప్తిలు మహాశివరాత్రిని పురస్కరించుకొని గురువారం దాదాపు రూ.3.70.804/ విలువ గల ఆభరణానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త గాడి సురేందర్, ఆలయ సిబ్బంది ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

తెలిపారు.ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి,ఫారం-ఏ ను రేపు సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలన్నారు. ఫారం-బి (నామినేషన్ ఉపసంహరణ) ఫారమ్‌ను ఫిబ్రవరి 3వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలలోపు సమర్పించవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే పబ్లిక్ మీటింగ్స్, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి పోలీస్‌శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రచార వాహనాలు వినియోగించాలంటే సంబంధిత మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్న సంబంధిత అధికారులను అడిగితే తెలియజేస్తారన్నారు.ప్రవర్తన నియమావళి ప్రకారంఎన్నికలు పారదర్శకంగానిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు.ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అభ్యర్థులు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యే మీ భవిష్యత్తుకు బలమైన పునాది

మొదటి పేజీ తరువాయి భాగం..

విషయాలపై పలు ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు నిరంతరం కెరీర్ కౌన్సిలింగ్ అందిస్తున్నారా అనే అంశంపై ఉపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనలోఉపాధ్యాయుల మార్గదర్శకత్వంఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశంపై కూడా విద్యార్థులను ప్రశ్నించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి భయం లేదా ఆందోళనకులోను కాకుండా ఆత్మవిశ్వాసంతో చదవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పిల్లలకు పరిశుభ్రమైన, పోషక విలువలు గల, రుచికరమైన ఆహారం అందేలా వంట సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యాప్ ద్వారా యూరియా అమ్మకం

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రక్రియ,స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ,డిమాండ్-సరఫరా సమతుల్యత తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా ఆరా తీశారు. యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలపై రైతులు, డీలర్ల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిలువలు ఉన్నాయని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ మరింత పెంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు విక్రయించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ సీజన్‌లో యూరియా సరఫరా అత్యంత కీలకమని,రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా నిల్వలు ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రైతులందరూ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుంటే రైతులకు సమయం ఆదావుతుందని రైతులందరూఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంతరావు డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల మొదటి విడత అభ్యర్థుల జాబితా విడుదల

**గద్వాల జనవరి29, ప్రభాతవార్త:** గద్వాల మున్సిపాలిటీలో 37 వార్డులు వుండగా 17వార్డులకు బిఆర్ యస్ పార్టీ కౌన్సిలర్ల మొదటి విడత జాబితాను బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విడుదల చేశారు.2 వ వార్డు (జనరల్ మహిళ)కర్నూల్ దివ్య,5వ వార్డు (జనరల్)చిన్న సంటెన్న,8వ వార్డు (బీసీ మహిళ)జయమ్మ,10వ (జనరల్ మహిళ)చాంద్ బీ,12వవార్డు (జనరల్ మహిళ)లత,14వ వార్డు (జనరల్) రాజ్‌కుమార్,16వవార్డు(జనరల్ మహిళ)జీ.శశిరేఖ,24వ వార్డు (జనరల్) రియాజ్27వవార్డు (ఎస్టీ)విజయలక్ష్మి,28వవార్డు (జనరల్)కళావతి,29వ వార్డు(బీసీజనరల్)శ్రీనివాస్‌రెడ్డి,30వవార్డు (బీసీ జనరల్)విజయ కుమాం",31వవార్డు(ఎస్సీ మహిళ)ప్రభావతి,32వవార్డు (జనరల్‌మహిళ) రేణు33వ వార్డు (బీసీ మహిళ) స్వే 36వ వార్డు (జనరల్ మహిళ) సునీత,37వ వార్డు (బీసీ మహిళ)మంజులా రాణి లను ఎంపిక చేశారు.

## అలంపూర్ మున్సిపాలిటీలో 15 నామినేషన్లు స్వీకరణ

**అలంపూర్ జనవరి29, ప్రభాతవార్త:** ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రెండు రోజుల పాటు అలంపూర్ మున్సిపల్ కార్యాలయంలో మొత్తం 15 నామినేషన్లు వివిధ పార్టీల అభ్యర్థుల నుండి స్వీకరించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శంకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి 4,నామినేషన్లు, బి ఆర్ ఎస్ నుండి 3,బిజెపి పార్టీ నుండి5, సిపిఐ(ఎం)1, మొత్తం 13 నామినేషన్లు 29వ తేదీ స్వీకరించడం జరిగిందని, 28వ తేదీ రెండు నామినేషన్లు స్వీకరించడంతో,మొత్తం రెండు రోజుల్లో గాను 15 నామినేషన్లు వచ్చాయని కమిషనర్ తెలిపారు.

## మున్సిపాలిటీలో 31 నామినేషన్ దాఖల్

**అమరచింత జనవరి 29, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం రెండవ రోజు ఆయ రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులతో పాటు స్వాతంత్ర అభ్యర్థులు ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్సై స్వాతి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అలాగే ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆత్మకూరు సిఐ శివకుమార్ పర్యవేక్షించారు.

## నర్వలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్‌లు

**నర్వ, జనవరి 29 ప్రభాతవార్త:** నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి సెలవుపై వెళ్లడంతో నర్వ తహసిల్దార్ కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. తహసిల్దార్ లేకపోవడంతో లాగిన్ లేక భూ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. తహసిల్దారు మల్లారెడ్డి సెలవుపై వెళ్లడంతో భూ రిజిస్ట్రేషన్ ల కోసం ఇంఛార్జి బాధ్యతలు డిప్యూటీ తహసిల్దార్ కాలప్పకు కేటాయించారు.డిప్యూటి తహసిల్దార్ లాగిన్ పనిచేయకపోవడంతో వివిధ రిజిస్ట్రేషన్ల కోసంవచ్చిన వివిధ ప్రాంతాల ప్రజలుఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయం ముందే పడి కాపులు కాస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రిజిస్ట్రేషన్లను చేయాలని కోరుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**జడ్చర్ల,జనవరి 29 ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ జి. సుకన్య 3వ వార్డులో పనిచేస్తున్న కొద్ది మంది పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. సదాశివయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు అయిన కళమ్మ, కొండమ్మ, రేణుక, ఎల్లమ్మ లను వారు చేస్తున్న సేవలను గుర్తించి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ జి సుకన్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వారి జీవితాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారని, వారే లేకపోతే ఏ ప్రాంతం అయినా మురుగుతో నిండిపోతుందని, వారికి సముచిత గుర్తింపు ను ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సన్మానం చేసినట్టు తెలిపారు. కార్మికులను పసుపు కుంకుమ పండ్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో కౌన్సిలర్ దేశవాళీ సతీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు పాల్గొన్నారు.